నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence I
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
మంగళవారం 27-2-2024
గ్రూప్స ప్రత్యేకం చరిత్ర
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# పోరాట యోధులు.. పరిపాలనా దక్షులు

## ప్రముఖ వ్యక్తులు-ఘనతలు

### అశోకుడు

- మౌర్య సామ్రాజ్య స్థాపకుడు – చంద్రగుప్తుడు
- చంద్రగుప్తుడి మనుమడు – అశోకుడు
- అశోకుడు గొప్ప పాలకుల్లో ఒకడు.
- ఈయన కళింగ యుద్ధం తరువాత కలత చెంది బౌద్ధమతాన్ని స్వీకరించాడు.
- అహింసా మార్గాన్ని ప్రబోధిస్తూ బౌద్ధమత వ్యాప్తికి కృషి చేశాడు.
- మన జాతీయ పతాకం మధ్యలోని ధర్మ చక్రం అశోకుడు నిర్మించిన సారనాథ్ స్తూపం నుంచి తీసుకున్నదే.



**శివాజీ**

- మొఘలులను ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన వీరుడు – శివాజీ
- ఇతడు హిందూ మతస్థుడైనప్పటికీ పరమత సహనం కలిగి ఉండి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకున్నాడు.
- శివాజీ గురువు – సమర్థ రామదాసు
- తుకారాం అనే భక్తుడు కూడా ఈయన కాలంలోని వాడే.

**అక్బర్**

- మన దేశాన్ని పాలించిన మొఘల్ చక్రవర్తుల్లో ప్రముఖుడు – అక్బర్
- ఇతడు మహమ్మదీయ మతస్థుడైనప్పటికీ పరమత సహనం కలిగినవాడు.
- ఈయన గొప్ప పరిపాలనా దక్షుడు.

**బాబర్**

- మొఘల్ వంశ స్థాపకుడు
- క్రీ.శ 1526లో ఢిల్లీ సుల్తాన్ ఇబ్రహీం లోడీని మొదటి పానిపట్టు యుద్ధంలో ఓడించి ఢిల్లీ, ఆగ్రాలను నియంత్రణలోకి తెచ్చుకొని రాజ్యస్థాపన చేశాడు.
- భారత యుద్ధ తంత్రంలో తుపాకులను, మర ఫిరంగులను ప్రవేశపెట్టాడు.

**గోపాలకృష్ణ గోఖలే**

- మహాత్మాగాంధీ రాజకీయ గురువు.
- ఇతణ్ని జాతీయోద్యమ పితగా పిలుస్తారు.
- నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కును డిమాండ్ చేసిన తొలి వ్యక్తి.
- ముంబయిలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థను స్థాపించాడు.

**లాలాలజపతిరాయ్**

- ఈయనను పంజాబ్ కేసరిగా పిలుస్తారు.
- ఇతడు రాసిన పుస్తకం – అన్ హ్యాపీ ఇండియా
- ఇండియన్ హోంరూల్ లీగ్‌ను అమెరికాలో స్థాపించాడు.

**బాలగంగాధర్ తిలక్**

**ఇతడి నినాదాలు**

- స్వరాజ్యం నా జన్మహక్కు
- భిక్షమెత్తుట కాదు శివమెత్తాలి
- పత్రికలు – కేసరి, మరాఠా
- రాసిన పుస్తకం – గీతా రహస్య

### శాతవాహనులు



- శాతవాహన వంశ స్థాపకుడు – శ్రీముఖుడు
- శాతవాహనులు సుమారు 450 సంవత్సరాలు తెలుగు ప్రాంతంతో పాటు, మహారాష్ట్రలోని కొంత భాగాన్ని పరిపాలించారు.
- శాతవాహన రాజైన హాలుడు రచించిన గ్రంథం– గాథాసప్తశతి
- శాతవాహన రాజుల్లో గొప్పవాడు– గౌతమీపుత్ర శాతకర్ణి
- వీరి కాలంలోనే నాగార్జున కొండ వద్ద విశ్వవిద్యాలయం కూడా ఉండేది.

### శ్రీకృష్ణదేవరాయలు



- విజయనగర రాజుల్లో ప్రముఖుడు – శ్రీకృష్ణదేవరాయలు
- ఈయన 1509 నుంచి 1529 వరకు విజయనగర రాజ్యాన్ని పరిపాలించాడు.
- ఈయన స్థానంలో అష్టదిగ్గజాలు అనే కవులు ఉండేవారు.
- ఈయన కూడా స్వయంగా కవి. ఈయన ఆముక్తమాల్యద అనే గ్రంథాన్ని రచించాడు.
- 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని చెప్పింది కూడా ఈయనే.

### గుప్తులు



- గుప్త సామ్రాజ్య స్థాపకుడు – శ్రీగుప్తుడు
- గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించిన సంవత్సరం – క్రీ.శ.320
- గుప్త వంశస్తుల్లో సుప్రసిద్ధుడైన చంద్రగుప్త విక్రమాదిత్యుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులుండేవారు.
- వీరిలో కాళిదాసు గొప్ప కవి.
- ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఎల్లోరా గుహాలయాలు వీరి కాలం లోనే నిర్మించారు.
- వీరి కాలంలో శిల్పకళ, చిత్రకళ అభివృద్ధి చెందాయి.

### కాకతీయులు



- కాకతీయుల్లో ప్రసిద్ధి చెందినవారు :
  1. గణపతి దేవుడు,
  2. రుద్రమదేవి(గణపతి దేవుడి కుమార్తె)
- వీరు తెలుగు భాష మాట్లాడే వారందరిని ఒక్కటి చేశారు.
- వీరి కాలంలోనే వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి, రామప్ప దేవాలయం, రామప్ప, పాకాల వంటి చెరువు లను నిర్మించారు.

### షాజహాన్



- దక్కన్ ప్రాంతంలో మొఘలుల రాజ్య విస్తరణ కొనసాగించాడు.
- ఇతడు తన సామ్రాజ్యంలోని స్థానిక ప్రభువులు, పాలకుల తిరుగుబాట్లను ఎదుర్కొన్నాడు.

**ఇతడి నిర్మాణాలు**

దివాన్ –ఇ–ఖాస్ తాజ్‌మహల్
ఎర్రకోట జామా మసీదు, ఆగ్రా కోట

### ఆరుట్ల రామచంద్రారెడ్డి



- విద్యార్థి దశలోనే ఆరుట్ల రామచం ద్రారెడ్డి విప్లవ దృక్పథాన్ని కనబరి చాడు.
- ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న రోజుల్లో ఆంధ్రమ హాసభ, రాష్ట్ర కాంగ్రెస్, ఆర్య సమాజ్‌ల రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.
- నిజాం ప్రభుత్వం బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, దొరలు పంట లను జప్తు చేస్తున్నప్పుడు వాటిని ప్రతిఘటించాడు.
- రైస్ మిల్లుల మీద దాడులు నిర్వ హించి, భువనగిరి, మొండ్రాయి, జనగామలో ఆహార ధాన్యాలు దోచి వాటిని అవసరమైన వాళ్లకు పంచిపె ట్టాడు.
- కడవెండి, పాలకుర్తిలో సంఘా లను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించాడు.

### మీర్ ఉస్మాన్ అలీఖాన్



- హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించినవారు – నిజాం వంశస్థులు
- వీరు మహ్మదీయులు.
- వీరు మాట్లాడే భాష – దక్కనీ ఉర్దూ
- వీరి రాజ్యంలోని అధిక శాతం ప్రజలు – హిందువులు
- వీరు తెలుగు, కన్నడ, మరాఠీ మాట్లాడే వాళ్లు.
- హైదరాబాద్ రాష్ట్ర చివరి పాలకుడు – మీర్ ఉస్మాన్ అలీఖాన్
- ఇతను బ్రిటిష్ వారి ప్రభావంతో వ్యవసా యాన్ని, పరిశ్రమలను అభివృద్ధి చేశాడు.
- విద్యా సంస్థలను స్థాపించాడు.
- నిజాంసాగర్, అలీసాగర్ వంటి పెద్ద నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు.
- 1920లో మూసీనదిపై ఉస్మాన్‌సాగర్ ఆన కట్టను నిర్మించి హైదరాబాద్ నగర ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాడు.

### రావి నారాయణరెడ్డి



- నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ముఖ్యమైన వ్యక్తి.
- ఇతడు 1936లో రాజ్యాంగ సంస్కరణలను ప్రతిపాదించాడు.
- ఆంధ్ర మహాసభ వామపక్ష రాజకీయాల వైపు మొగ్గటంలో కీలకపాత్ర పోషించాడు
- తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించాడు.
- భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ శాఖ, తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో వ్యవస్థా పక సభ్యుడు.
- రైతాంగ పోరాటాన్ని, నిజాం ప్రభుత్వాన్ని తొలగించడానికి జరుగుతున్న ప్రజాస్వా మిక ఉద్యమాన్ని కలిపాడు.

### దాదాభాయ్ నౌరోజీ




- ఈయనను 'గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు.
- ఇతడు రాసిన గ్రంథం – పావర్టీ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా
- బ్రిటిష్ వారి దోపిడీని 'డ్రెయిన్ సిద్ధాంతం' ద్వారా వివరించాడు.
- భారతదేశంలో మొదటిసారి జాతీయ ఆదాయాన్ని లెక్కించాడు.
- ఇంగ్లండ్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు.

### మఖ్దూం మొయినుద్దీన్



- హైదరాబాద్ నగర మేధావి వర్గాల్లో, తొలి విప్లవవాదుల్లో ఒకరు.
- ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులతో ఏర్పడిన కామ్రేడ్స్ అసోసియేషన్‌లో ఇతడు సభ్యుడు.
- సీపీఐకి ఇతడు హైదరాబాద్‌లో కార్యదర్శి అయ్యాడు.
- గ్రామ పోరాటాలను, హైదరాబాద్ నగర పాలికలోనూ, ప్రాగా టూల్స్‌లోను జరుగుతున్న కార్మిక సంఘాలతో సమన్వయం చేశాడు.

### దేవులపల్లి వేంకటేశ్వరరావు



- దేవులపల్లి వేంకటేశ్వరరావు ఒక ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు.
- అప్పటి నల్లగొండ జిల్లా, సూర్యాపేట తాలూకా, చందుపట్ల గ్రామంలో 1917లో జన్మించాడు.
- ఆయనకు భారత జాతీయతావాదంతో పరిచయం కావటంతో సంస్కరణ ఉద్య మాల్లో చేరాడు.
- తెలంగాణలో ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం అజ్ఞాతంలోకి వెళ్లిన తొలి వ్యక్తుల్లో ఆయన ఒకడు.
- ఆంధ్ర మహాసభ సభ్యులను చేర్చుకోవటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ స్థాపించాడు.
- వెట్టిమీద, ప్రజలపైన, దొరల అత్యాచా రాల మీద అనేక పుస్తకాలు రాశాడు.
- ఆంధ్రమహాసభలో మిలిటెంట్ పంథా చేపట్టి సాయుధ పోరాటానికి దోహదం చేశాడు.
- ఫ్యూడల్ అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల ఉద్యమం అందరూ భావిస్తున్నట్లు 1946 కంటే ఇంకా చాలా ముందే మొదలయ్యిందని బలంగా వాదిం చేవాడు.